విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 10 ఏప్రిల్, 2025 | 8 పేజీలు

గ్యాస్ బండపై.. రూ.50లు బాదుడు

సామాన్యులపై మరింత భారం

విశాలాంధ్ర-జమ్మలమడుగు: పేద, మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ మరింత భారం అయింది. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరను రూ.50 పెంచింది. ఇప్పటికే పెరుగుతున్న ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యుల పై ఈ పెంపు మరింత భారం మోపుతుంది. ఉజ్వల పథకం కింద వచ్చే సిలిండర్ల ధరలకు కూడా ఈ పెంపు వర్తిస్తుంది. ఈ పెరుగుదల పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మంగళ వారం నుండి ఈ కొత్త ధరలు అమల్లోకి వస్తాయి. ఇప్ప టికే నిత్య అవసరం ధరల పెరుగు దలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పేద, మధ్య తరగతి ప్రజలపై మరో సారి భారం మోపింది కేంద్ర ప్రభు త్వం, తాజాగా వంట గ్యాస్ ధర పెంచుతున్నట్లు ప్రకటించింది. సిలిండర్పై రూ.50పెంచినట్లు కేంద్ర చమురు మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రకటించారు. పెంపుదల వల్ల వినియోగదారులపై సుమారు రూ.7 కోట్ల మేర భారం పడనుంది. పెట్రోల్, డీజిల్పై రూ.2 చొప్పున ఎక్సైజ్ సుంకం పెంచిన కేంద్రం మరో షాకింగ్ ప్రకటన ఉంది. చాలా రోజులుగా స్థిరంగా ఉంచుతూ వచ్చిన గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరల్ని పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు 14.2 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ.50 మేర పెంచుతున్నట్లు

2లో

కార్యదీక్షతో సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రతి ఒక్కరూ కార్యదీక్షతో విధులు నిర్వర్తించి, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సభ భవన్ లో... జేసీ అదితిసింగ్ సింగ్ తో కలిసి శ్రీకోదండరామస్వామివారి కల్యాణోత్సవ విధుల నిర్వహణపై సంబందిత లైజన్ అధికారులకు ఒక్కరోజు శిక్షణలో భాగంగా వారికి కేటాయించిన అంశాల్లో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ కోదండ రామస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 11న

2లో

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రాజంపేట మున్సిపాలిటీకి సిఎస్ఆర్ నిధులు 21, లక్షలతో కొనుగోలు చేసిన 6 చెత్త సేకరణ ఆటోలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సమక్షంలో రాజంపేట మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోం దన్నారు. మున్సిపాలిటీల

2లో

జిల్లాలో గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణంలో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురా వాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని వీసీ హాలులో పేదలకు గృహ నిర్మాణ పథకంలో భాగంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పురోగతిపై

2లో

కరోనా సమయంలో కేంద్రం రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి

- రైల్వే బోర్డు మెంబర్ భరత్ డిమాండ్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కరోనా సమయంలో అన్నమయ్య,కడప జిల్లాల పరిధిలోని రైల్వేకోడూరు, రాజంపేట,నందలూరు, ఓబులవారిపల్లి,రెడ్డిపల్లి, శెట్టిగుంట తదితర ప్రాంతాలలో కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన ఎక్స్ ప్రెస్,ప్యాసింజర్ రైళ్లను తక్షణం పునరుద్దరించాలని గుంతకల్ రైల్వే డివిజన్ బోర్డు మెంబర్ తల్లెం భరత్ కుమార్ రెడ్డి రైల్వే బోర్డు డిఆర్ యుసిసి 156వ సమావేశంలో రైల్వే జిఎం ఎం చంద్రశేఖర్ దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాలలో కూడ రాజంపేట పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ (హోం శాఖ) సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి పార్లమెంట్‌లో తమ గళం విప్పి కదలిక తెచ్చారన్నారు.రద్దు అయిన రైళ్లను తక్షణం పునరుద్దరించి రైలు ప్రయాణికుల ఇబ్బం దులు తొలగించాలని కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి

2లో

వక్ఫ్ బోర్డు ఆస్తులపైన కార్పోరేట్ల కన్ను

విశాలాంధ్ర-మదనపల్లె: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు

2లో

రాములోరి కల్యాణానికి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

- అధికారుల సమీక్షలో ఎస్పీ దిశానిర్దేశం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట: ఈ నెల 11న ఒంటిమిట్టలో నిర్వహించనున్న శ్రీ సీతారాముల కల్యాణ ఘట్టానికి వేలాదిగా భక్తులు రానున్న నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ ఇజి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఒంటిమిట్ట కల్యాణ వేదిక వద్ద బందోబస్తు

2లో

పెద్ద చెరువుకు రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను బుధవారం రెవిన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పెద్ద చెరువు నీటికి అడ్డుగోడగా, రక్షణ కవచంలా వున్న కొండను మట్టి మాఫియా చాలా కాలంగా తొలచి మట్టిని ప్లాట్లకు, బేస్ మట్టాలకు, ఇతర అవసరాలకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటోంది. ఈ నేపథ్యంలో బుధవారం కూడా మట్టిని ట్రాక్టర్లలో తరలిస్తుండగా రెవిన్యూ సిబ్బంది రామాయిపల్లి వద్ద ఒకటి, పట్టణంలోని మెయిన్ రోడ్డులో ఒకటి చొప్పున రెండు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోకి తరలించారు. మట్టిని తవ్వి తరలిస్తున్న పోరుమామిళ్ల పెద్ద చెరువు కొండ

ప్రాంతానికి వెళ్లగా అక్కడ జేసీబీ గానీ మరే ఇతర ట్రాక్టర్లు గానీ లేవని ఎవరో సమాచారం చేరవేయడంతో అక్కడ నుంచి పారిపోయారని రెవిన్యూ సిబ్బంది చెబుతున్నారు. స్పాట్ లో జేసీబీ, ఇతర వాహనాలు దొరకనంత మాత్రాన

2లో

గ్యాస్ బండపై రూ.50లు బాదుడు

మొదటి పేజీ తరువాయి

వెల్లడించింది. ఇదే సమయంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం లబ్ధిదారులకు కూడా ఈ పెంపు చేస్తుందని స్పష్టం చేసింది. దీంతో ప్రస్తుతం ఈ డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 803 గా ఉండగా.. ఇది రూ.853కు పెరుగుతుందని తెలుస్తుంది. ఇదే సమయంలో ఉజ్వల గ్యాస్ సిలిండర్ ధర రూ.500 నుంచి రూ.550కి పెరుగుతుందని స్పష్టం చేశారు. మంగళవారం నుంచి ఈ ధరల పెంపు అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. ఉజ్వల లబ్ధిదారులకూ పెంపు వర్తింపు అంటే ఇక్కడ సాధారణ వినియోగదారులతో పాటు.. ఉజ్వల లబ్ధిదారులు కడా గ్యాస్ సిలిండర్పై రూ.50 అదనంగా చెల్లించాల్సి వస్తుందన్నమాట. ప్రతి 15రోజులకు ఓసారి లేదా నెలకోసారి సమీక్షిస్తుందని.. దానికి అనుగుణంగా ధరల్లో మార్పు ఉంటుందని పూరీ వివరించారు. గతంలో రాఖీ సందర్భంగా ఒకసారి, మహిళా దినోత్సవం సందర్భంగా ఒకసారి మొత్తం గ్యాస్ సిలిండర్ ధరల్ని కేంద్రం రూ.300 తగ్గించింది. దీంతో అప్పట్లో రూ.1100స్థాయిలో ఉన్న గ్యాస్ సిలిండర్ రేట్లు రూ.800కు పడిపోయాయి. తర్వాత మళ్లీ దీనిని కదిలించలేదు. ఈ క్రమంలోనే తాజాగా రూ.50 పెంచింది. కాగా, గతవారంలో హోటళ్లు, రెస్టారంట్లు సహా వాణిజ్య అవసరాల కోసం వినియోగించే వాణిజ్య సిలిండర్ గ్యాస్ ధరను రూ.41 మేర తగ్గించింది. అయితే, రాష్ట్రాలను బట్టి ఈ తగ్గింపులో మార్పు ఉంటుంది.మరోవైపు అంతకుముందు సోమవారం మధ్యాహ్నం పెట్రోల్, డీజిల్పై రూ.2 చొప్పున ఎక్సైజ్ డ్యూటీని కేంద్రం పెంచింది. ఈ పెంపుతో వినియోగదారులపై ప్రభావం పడబోదని స్పష్టం చేసింది. ఈ భారాన్ని చమురు మార్కెటింగ్ కంపెనీలే భరిస్తాయని వివరించింది. పెరిగిన ధరలు ఏప్రిల్ 8 నుంచి అమలులోకి వ స్తాయని కేంద్రం నోటిఫికేషన్లో తెలిపింది.

కార్యదీక్షతో సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయండి

మొదటి పేజీ తరువాయి

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. అత్యంత ప్రాధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చనే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 121 గ్యాలరీలలో 60వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యూయేస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశామన్నారు. కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టామన్నారు. నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేశామన్నారు. ఆలయం, కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో 38 వివిధ దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు, భక్తులు సులువుగా గుర్తించేదెలా టీటీడీ వారితో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రత్యేక సదుపాయాలను.. ఒక క్రమపద్ధతి ప్రకారం కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులు సద్వినియోగం చేసుకునేలా చూసుకోవాల్సిన బాధ్యత.. లైజన్ అధికారులదే అని జిల్లా కలెక్టర్. అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కెఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, పలువురు ఎస్డీసీలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువుకు రక్షణ కల్పించండి

మొదటి పేజీ తరువాయి ఎలా వదిలేస్తారని, దొరికిన ట్రాక్టర్ డ్రైవర్ల ద్వారా ఎస్కేప్ అయిన వాహనాల వివరాలు సేకరించి కేసులు నమోదు చేయాలని ప్రజలు, రైతులు రెవిన్యూ అధికారులను కోరుతున్నారు. ఇలాగే కొండను తొలిచే కార్యక్రమం కొనసాగితే... కొంత కాలానికి చెరువు నిండి అలుగు పారినప్పుడు నీళ్లు ఉప్పెనలా పంట పొలాల మీద, ఊర్ల మీద పడి భారీ ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని, ఈ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు కోరుతున్నారు. ఆ ప్రాంతం నుంచి మట్టిని తరలిస్తే చలానాలతో సరిపెట్టకుండా కఠినమైన కేసులు నమోదు చేయాలని, ఇది సంఘ విద్రోహక చర్య అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు: మంత్రి

మొదటి పేజీ తరువాయి అభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. చెత్త సేకరణకు సంబంధించి గతంలో ప్రతి ఇంటి నుంచి డబ్బులు వసూలు చేసే వారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎవరి దగ్గర ఒక పైసా కూడా డబ్బులు తీసుకోకుండా ఉచితంగా చెత్త సేకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రోజులలో మున్సిపాలిటీల అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఆకేపాటి విక్రమ్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లు కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి ఆటోలను ప్రారంభించారు.

వక్ఫ్ బోర్డు ఆస్తులపైన కార్పోరేట్ల కన్ను

- కార్పొరేట్ల కోసమే వక్ఫ్ బోర్డు చట్టసవరణ
- మతసామరస్యాన్ని దెబ్బతీస్తున్న బిజెపి ప్రభుత్వం
- పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి
- పన్నులు ప్రజల పైన మోపి సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపి
- సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహులు డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లె: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి అవుతుందని, ఈ 11 సంవత్సరాల్లో ప్రభుత్వ ఆస్తుల్ని కార్పొరేట్లకు దోచి పెట్టిందని,తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతాల మధ్య చిచ్చు పెడుతూ, మతసామరస్యాన్ని దెబ్బ తీస్తూ మతవిద్వేశాలను రెచ్చగొడుతూ రాజకీయ లబ్ది పొందుతుందన్నారు.అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరణ చేశారని,దేశవ్యాప్తంగా లక్షల ఎకరాలు వక్ఫ్ ఆస్తులను అంబానీ ఆదాన్ని కంపెనీలకు అప్పగించడానికి చట్ట సవరణ చేశారే తప్ప ముస్లింల ప్రయోజనాలకోసం కాదని అన్నారు. వక్ఫ్ బోర్డు లో మెజారిటీ సభ్యులు ముస్లిం ఏతరులను పెడుతూ,భవిష్యత్తులో వక్ఫ్ ఆస్తులను సునాయాసంగా కాజేయడానికి మార్గం సుముగం చేస్తున్నారన్నారు. ఇలాంటి దుర్మార్గమైన బిల్లులను సమర్థిస్తూ ఈ రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు కూడా పార్లమెంట్లో రాజ్యసభలో ఓట్లు వేశారని,ఈ మూడు పార్టీలకు ముస్లింల ఓట్లు మాత్రమే కావాలి తప్ప వాళ్ళ ప్రయోజనాల్ని ఏమాత్రం పట్టించుకోనే పరిస్థితి లేదన్నారు. వంట గ్యాస్ పైన 50 రూపాయలు పెంచారని,ప్రజలపై పన్నులు భారాన్ని పెంచుతూ,తన మిత్రులైన కార్పొరేట్ యజమానులకు కోట్ల రూపాయలు రాయితీలుగా ఇస్తున్నారన్నారు. వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేసుకునేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ సాంబశివ, నియోజకవర్గ కార్యదర్శి కే మురళి, రెడ్డి,సూరి,ముభారక్,శేఖర తదితరులు పాల్గొన్నారు.

కబ్జాదారుల కబంధ హస్తాల్లో చెరువులు

- ఆక్రమణపై సర్వే చేయాలి
- నిరాహారదీక్షకు కూర్చుంటాం
- అధికారులపై అనుమానాలు
- నీటి సంఘం అధ్యక్షుడు చంద్రాయుడు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్: భూ కబ్జా దారులకు కొమ్ము కాస్తున్న కొంతమంది అవినీతి అధికారులవల్ల చెరువులు కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతోందని రంగసముద్రం చెరువు ఆయకట్టు నీటి సంఘం అధ్యక్షుడు చెరుకూరి చంద్రాయుడు ఘాటుగా విమర్శించారు. రంగసముద్రం చెరువు సర్వే నెంబర్ 217లో 46ఎకరాలు, 226లో 135ఎకరాలు, 227లో 41 ఎకరాలు, 916లో 41ఎకరాల చెరువు ఆక్రమణలకు గురి కావడం జరిగిందన్నారు. ఈ ఆక్రమణల గురించి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ దృష్టికి అర్జీ రూపంలో తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అక్రమ పట్టాలు రద్దు చేసినప్పటికీ స్థానిక రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ఆక్రమణలు తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వారం లోపల అధికారులు చర్యలు తీసుకోకుంటే రైతులతో కలిసి నిరాహార దీక్షలకు కూర్చుంటామని అన్నారు. స్థానిక అధికారులు ఆక్రమణదారులతో మిలాఖత్ అయ్యి కలెక్టర్ ఆదేశాలు పాటించడం లేదని ఆగ్రహం వెలిబుచ్చారు. వెంటనే ఆక్రమణలు తొలగించి చెరువులో నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని రైతు శ్రేయస్సు కోసం పనిచేయాలని అధికారులకు హితవు పలికారు.

ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం

- తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు
- కిసాన్ పాఠశాల డైరెక్టర్ బలరాం కిసాని

విశాలాంధ్ర-చెన్నూరు: ప్రకృతి వ్యవసాయంతో పండించే ఆహారాన్ని తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించవచ్చని మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కిసాన్ పాఠశాల డైరెక్టర్ బలరాం కిసాన్ జి అన్నారు. బుధవారం మండలంలోని బలసింగపల్లె గ్రామంలో నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన రైతులకు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించే పంటలలో ముఖ్యంగా మట్టి పరీక్షలు చేసుకోవడం రసాయన ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువులపై దృష్టి సారించాలన్నారు. అలా చేసినట్లయితే 70 శాతం వరకు పెట్టుబడి తగ్గడంతో పాటు రెట్టింపు దిగుబడు లు పొందవచ్చు అన్నారు. అలాగే వివిధ రకాల పంటల సాగు లో ఎలా పెట్టుబడు లు తగ్గించాలి ఇలా రెట్టింపు దిగుబడులు సాధించాలి అనే అంశాలపై ఆయన రైతులకు పలు మెలుకువలు తెలపడంతో పాటు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. అలాగే పలువురు రైతుల సందేహాలకు ఆయన చక్కటి పరిష్కార మార్గాలు చూపారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి పంటలు సాగు చేసి తద్వారా వచ్చే ఆహారాన్ని తీసుకున్నట్లయితే వివిధ రకాల వ్యాధులను దూరం చేసుకోవచ్చన్నారు. కావున ప్రతి రైతు రసాయనాలు తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. అనంతరం కనపర్తి గ్రామానికి చెందిన రైతు బాలచంద్ర అగ్నిహోత్రి ద్వారా పండించిన పసుపు పంట దిగుబడిని ఆయన పరిశీలించి రైతును అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి వచ్చిన రైతులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

విధుల్లో పాల్గొననున్న డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ వారు నిర్వర్తించాల్సిన విధులపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి కేటాయించిన విధులను వారు అప్రమత్తంగా ఉంటూ నిర్వర్తించాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ల ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేసి కల్యాణ వేదిక వద్దకు అనుమతించాలన్నారు. వి.ఐ.పి ల ప్రవేశ ద్వారం వద్ద విధుల్లో ఉన్న పోలీస్ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. పార్కింగ్ స్థలం వద్ద వాహనాలు క్రమ పద్ధతిలో నిలిపి ఉంచేలా పర్యవేక్షించాలన్నారు. బ్యారికేడ్లను ఏర్పాటు చేయాలని, ఎక్కడికక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య గారు, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో గృహనిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి: కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

ఆ శాఖ డిఈలు, ఏఈలు, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ సొంతింటి కల సాకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఈ మేరకు అదనపు ఆర్థిక సహాయం కూడా అంది స్తోంది. ప్రస్తుతం గృహ నిర్మాణాల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గృహాల కొరకు డిమాండ్ సర్వే పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు 1876 దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేశారని, ఇంకను 11776 దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాల్సి ఉందన్నారు. అనంతరం గృహ నిర్మాణ శాఖకు సం బంధించిన 2025 సంవత్సరం నూతన డైరీలను కలెక్టర్ ఆవి ష్కరించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ జిల్లా అధికారి శివ య్య, డిఈలు, ఏఈలు, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కరోనా సమయంలో కేంద్రం రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి

మొదటి పేజీ తరువాయి

తీసుకుపోవడం జరిగిందన్నారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ లో అన్ని రైళ్లను నిలపాలని డిమాండ్ చేశారు. అనంతరాజుపేట గ్రామపంచాయితీ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద అగిపోతున్న నీటి వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు,దీనికి శాశ్వత పరిష్కారం చూడాలన్నారు.

శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ నందు స్పెషల్ సమ్మర్ క్లాసులు

విశాలాంధ్ర-మదనపల్లె: ఇంటర్మీడియట్,10వ తరగతి,చిన్నారుల వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని మదనపల్లె పట్టణం,సొసైటీ కాలనీలో గల శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ నందు స్పెషల్ సమ్మర్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు శ్రీ గుడ్ విల్ కంప్యూటర్స్ అధినేత అజయ్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 7,9 తేదీల్లో సమ్మర్ స్పెషల్ క్లాస్ రెండవ బ్యాచ్ ప్రారంభమవు తుందన్నారు.30 రోజులపాటు ఈ స్పెషల్ సమ్మర్ క్యాంపు కొనసా గుతుందన్నారు.ఇందులో ముఖ్యంగా ఏడిసిఏ, సి,సిం, పైథాన్, ట్యాలీ ప్రైమ్, ఎంఎస్ – ఆఫీస్, పిజిడిసిఏ, జావా, ఎస్.క్యూ. ఎల్ తదితర కోర్సులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.అదేవిధంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ట్యాలీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు వారిచే సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ సర్టిఫికెట్ విద్యార్థులకు ఉద్యోగాల ప్రవేశాల సమయంలో ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సును ఎంచుకోవచ్చునన్నారు.

సాగు, తాగునీరు, సంక్షేమం, అభివృద్ధి వైయస్ కుటుంబంతోనే సాధ్యం: వైసిపి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతానికి సాగు, తాగునీరు, సంక్షేమం అభివృద్ధి అనేది వైఎస్ కుటుంబంతోనే సాధ్యమని వైసిపి నాయకులు పేర్కొన్నారు. పులివెందులలో వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్ హయాంలో 90 శాతం పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పులివెందుల అభివృద్ధి పనులు, జలజీవన్ మిషన్ వాటర్ ఇంటిగ్రేటెడ్ విధానం, క్రికెట్ స్టేడియంను షాపింగ్ కాంప్లెక్సులు, ఆగిపోయిన సిమెంట్ రోడ్లను పూర్తిగా నిర్వీర్యం చేసి ఇప్పుడు కూటమి నాయకులు నాటకాలు ఆడుతున్నారన్నారు. పులివెందుల ప్రాంతంలో వ్యవసాయం నీటి ఆధారిత పంటలు అయిన అరటి, దానిమ్మ, డ్రాగన్ హార్టికల్చర్ వైపు రైతులు వెళ్తున్నారంటే దానికి పులివెందుల ప్రాంతానికి సాగు నీరు అందించిన ఘనత వైఎస్ కుటుంబానిదే అన్నారు. జలజీవన్ మిషన్ క్రింద తాగునీటి కోసం మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ ద్వారా ఇంటి ఇంటికి నీరు సరఫరా చేసే పనులు 95శాతం పూర్తి చేస్తే మిగిలిన 5శాతం పనులు పూర్తి చేయడానికి ఏడాది కావస్తున్నా పూర్తి చేయలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. కాంట్రాక్టర్లు కాదు ప్రభుత్వమే ఇక్కడ ఉన్న స్టేడియం ను రద్దు చేసి నిధులు లేకుండా చేసి వాయల్పాడులో ఏర్పాటు చేస్తున్న స్టేడియం కు స్ప్రింక్లర్ మోటార్లు, మొత్తం మెటీరియల్ ను తరలించారు, నిరూపించడానికి వైఎస్ఆర్ సీపీ సిద్ధంగా ఉందన్నారు. రెండు సంవత్సరాలు కోవిడ్ వచ్చిన పులివెందుల అభివృద్ధిని కొనసాగించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిదే అని కూటమి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటి వరకు ఎన్ని రూపాయలు నిధులు ప్రభుత్వం నుంచి విడుదల చేశారో చూపించాలని సవాల్ విసిరారు. పులివెందుల మోడల్‌టౌన్‌కు గానీ పులివెందుల మున్సిపాలిటీకి గానీ ఒక్క రూపాయి కూడా విడుదల చేసిన పాపాన పోలేదన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం మారిన నెల లోపే పాడా ఏజెన్సీ ని రద్దు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. కమీషన్లు తీసుకొని కక్కుర్తి పడాల్సిన అవసరం వైఎస్ కుటుంబానికి లేదు కొన్ని కోట్ల రూపాయలు సొంత నిధులు వెచ్చించి సేవా కార్యక్రమాలు చేస్తున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. పులివెందుల ప్రాంతం అన్న ఇక్కడి ప్రజలు అన్న చంద్రబాబు కు విపరీతమైన కోపం, కక్ష అందుకే మిగతా మునిసిపాలిటీలకు నిధులు వెచ్చించిన ఇక్కడ మాత్రం శూన్యమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ చిన్నప్ప, నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్, వైస్ చైర్మెన్ హఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, రాష్ట్ర బూత్ కమిటీ నాయకులు చంద్రమౌళి, కౌన్సిలర్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు జీవితం ఆదర్శం

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేలు పట్టణం లోని సి.ఆర్. నగర్ లో స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు దిగ్గజం చండ్ర రాజేశ్వరరావు వర్ధంతి సభ జరిగింది. ఈ సభను ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వి.వీరశేఖర్ మాట్లాడుతూ ధనికుడు జమీందారు కుటుంబానికి చెందిన ఈయన తన యొక్క వ్యక్తిగత జీవితాన్ని ఫణంగా పెట్టి పేద. బడుగు. బలహీన. వర్గాల ప్రయోజనాల కోసం తన యొక్క సొంత ఆస్తులను సైతం ప్రజలకు పంచిపెట్టి నిఖార్సైన కమ్యూనిస్టు జీవితం గడపారని కొనియాడారు.పెత్తందారి విధానం కు వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలు అందరినీ ఏకం చేసి ఇల్లు.భూమి. లేని పేదలను ఐక్యపరిచి భూ పోరాటాలు నిర్వహించి ఆద్యుడు అయ్యారని తెలిపారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లి బాలు. జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. నల్లిపోగు నాగేశం. రామసుబ్బారెడ్డి. చేజర్ల రవి. నరసయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

- ఇరువురి పరిస్థితి విషయం.

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. లింగాలకు చెందిన వెంకటనాథ్, చరణ్, రవిలు సొంత పనిమీద బైకుపై సదరు మండలంలోని పార్నపల్లెకు వెళ్లారు. అనంతరం వారు తిరిగి అదే బైకుపై లింగాలకు బయలుదేరారు. వెలిదండ్ల గ్రామ సమీపంలో ఆంజనేయస్వామి విగ్రహం వద్దకు వచ్చే సరికి బైకు అదుపు తప్పడంతో కింద పడ్డారు. వీరిలో రవి ఉపాధిహామీలో ఫీల్డ్ అసిస్టెంటుగా పనిచేస్తున్నారు. గాయపడిన క్షతగాత్రులను వైద్యం కోసం పులివెందులకు తరలించారు. వీరిలో వెంకనాథ్ పరిస్థితి తీవ్రంగా ఉండంతో తిరుపతికి, అలాగే చరణ్‌ను కడపకు వైద్యులు రెఫర్ చేసినట్లు తెలిసింది. రవి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

పిఎంయస్‌ఎంఎ ప్రోగ్రాంలో భాగంగా గర్భవతులకు వైద్య పరీక్షలు

- వైద్యాధికారి, సంపత్ కుమార్

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గర్భవతులకు ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య పరీక్షలను చేపట్టడంతో అందులో భాగంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య పరీక్షలను వైద్య అధికారి, సంపత్ కుమార్ చేపట్టారు సందర్భంగావారు మాట్లాడుతూ, పియంయస్ ఎం ఏ పరీక్షల గర్భవతులకు చేయడం జరిగిందని దీని ద్వారా గర్భవతులకు బిడ్డను పెరిగే విధానం పైన అవగాహనను కల్పించి ఉచితంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా వైద్య పరీక్షలను చేయడం జరుగుతుందన్నారు పరీక్షలు తప్పుని సరి చేయించుకోవాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో, హాస్పటల్ సిబ్బంది, ఆశ సూపర్వైజర్, రమణమ్మనర్స్ వీర జోష్నదేవి, ఆశ కార్యకర్తలు వీర భారతి జీవమ్మ, గర్భవతులు బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రభుత్వ విద్య

- ఎంఈఓ2 రవీంద్ర నాయక్

విశాలాంధ్ర-సుండుపల్లె: మంచి భవిష్యత్తు ఈరోజు బుధవారం ఎంపీపీ స్కూల్ పెద్ద మాదిగపల్లెలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు మురళి, ఎంఈఓ 2 రవీంద్రనాయక్ తో కలిసి గ్రామంలో పిల్లల ఎన్రోల్మెంట్ పెంచడానికి పిల్లల నమోదు కోసం ఊరంతా తిరిగి ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య అందిస్తున్నారని కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ విద్యను భోధిస్తున్నారని పిల్లల భవిష్యత్తుకు చక్కటి పునాదులు అక్కడే పడుతున్నాయని ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలు యూనిఫామ్, టెస్ట్ బుక్స్, మిడ్డేమిల్స్, యోగ, రాగి జావా, చిక్కిలు, వల్ల పిల్లల్లో గుణాత్మక విద్య పెంపొందించడానికి ప్రభుత్వం పాఠశాలలో కల్పించిన అన్ని సౌకర్యాలు తల్లిదండ్రులతో వివరించారు. పిల్లలకు చదువుతోనే నైపుణ్యం జ్ఞానం లభిస్తాయి అన్నారు పిల్లలకు తల్లిదండ్రులు అధిక ప్రధానం ఇవ్వాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్ర నాయక్, పాఠశాల ఉపాధ్యాయుడు మురళీ ధర్ రాజు, జి.శాంతిలు పాల్గొన్నారు.

ప్రభుత్వ భాగస్వామ్యంతోనే పటిష్ట వ్యవస్థలు సాధ్యం

- ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప అర్బన్ చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డి

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: ప్రజల ప్రభుత్వ భాగస్వామ్యంతోనే పటిష్ట వ్యవస్థల ఏర్పాటుకు సాధ్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఓబులవారిపల్లి, పెనగలూరు, రైల్వేకోడూరు మండలాలలో కోట్లాది రూపాయలతో నిర్మించిన సచివాలయాలను, రైతు భరోసా కేంద్రాలను, ఆరోగ్య కేంద్రాలను ఎమ్మెల్యే, చైర్మెన్, తనయులు వికాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. ప్రతి క్షణం ప్రజల కోసం ప్రజాభ్యున్నతికై శ్రమిస్తామన్నారు. ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ప్రతి గ్రామాన్ని ప్రగతి బాటలోకి తీసుకువస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకురావడంలో ప్రభుత్వ అధికారులది, కూటమి నాయకుల, కార్యకర్తల, మహిళల పాత్ర కీలకం అన్నారు. ప్రజలకు మంచి పరిపాలన అందించే కూటమి ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. సమిష్టి కృషి, వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిస్తామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటాం అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామన్నారు. కూటమిలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమన్నారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ లు సిహెచ్ నాగార్జున రావు, మల్‌రెడ్డి, పంచాయితీరాజ్ డిఇఇ తిప్పన బాలనరసింహులు,ఎఇ ఆంనేయప్రసాద్, కూటమి నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, జోగినేని మణి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లికార్జున రెడ్డి,పిఎస్ వేణు, పొన్నాటి వాసుదేవరెడ్డి, సర్పంచులు చంద్రశేఖర్, కారుమంచి సంయుక్త, మెహతాజ్ బేగం, యామల సిద్దేశ్వర, తిరుపతి శేఖర్, సుబ్బరామిరెడ్డి, కంచిరాజు రామరాజు, సంగరాజు రవికుమార్ రాజు, తిమ్మిశెట్టిపల్లి మణి, సింగమాల శరత్, తదితరులు పాల్గొన్నారు. కె బుడుగుంటపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను, చైర్మెన్ ముక్కా రూపానందరెడ్డికి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

న్యాయస్థానాలపై నమ్మకంతో ముందుకెళ్లాం న్యాయం జరిగింది

మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: న్యాయస్థానాలపై నమ్మకంతో ముందుకెళ్లామని న్యాయం జరిగిందని మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష అన్నారు. బుధవారం బెదిరింపు కేసులో అహ్మద్ భాష అరెస్టు ఐ కడప సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న అహ్మద్ భాషా కు బెయిల్ మంజూరు అయింది. దీంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా అంజద్ భాషా మాట్లాడుతూ న్యాయస్థానాలపై నమ్మకంతో ముందుకెళ్లామని న్యాయం జరిగిందని అన్నారు. రెండేళ్ల క్రితం జరిగిన ఓ చిన్నపెట్టి కేసును మోపి తన తమ్ముడిని జైలుకు పంపించారన్నారు. కష్ట కాలంలో తమకు అండగా నిలిచిన ప్రతి వైసిపి నాయకుడికి కార్యకర్తకు తాము అండగా ఉంటామని అన్నారు. తమ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకే రాజకీయాల్లో వివాదాలకు దూరంగా కొనసాగుతున్నామని తెలిపారు.

పోలీసులపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించం

టీఎన్ఎస్ఎఫ్ తిరుమలేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: చట్టబద్ధంగా పనిచేస్తున్న పోలీసుల పైన రాష్ట్ర ప్రభుత్వం పైన జగన్ ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేష్ పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడులో పర్యటించిన జగన్ పోలీసుల గుడ్డలు ఊడదీస్తానంటూ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. చట్టబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే రాష్ట్రంలో పరిపాలన సాగుతుందని తెలిపారు. చట్టబద్ధమైన ప్రభుత్వం పైన, పోలీసుల పైన ఇష్టారాజ్యంగా అహంకారపూరితంగా మాట్లాడితే ప్రజలు జగన్ సీట్లే కాదు బట్టలు ఊడదీయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి హమీద్, కార్యదర్శి అక్షయ్ కుమార్ రెడ్డి, నాయకులు బిల్లా నవీన్, రామ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ సీఎం సోదరుడి అరెస్టును ఖండిస్తున్నాం

కడప ఎంపీ అవినాష్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజద్ భాష సోదరుడు అహ్మద్ భాష అరెస్టును ఖండిస్తున్నామని ఇది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప ఎమ్మెల్యే కి సంబంధించిన రాక్షస ఆనందం అని కడప ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేవలం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలలకే ప్రజా వ్యతిరేకత మొదలైంది అన్నారు. 2022లో నమోదైన ఒక పెట్టి కేసులో వ్యాపార నిమిత్తం బాంబే లో ఉన్న అతన్ని ప్రభుత్వ ధనాన్ని ఖర్చు చేస్తూ అరెస్టు చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి వైసిపి నాయకులు కార్యకర్తలు టార్గెట్గా పనిచేస్తున్నారని తెలిపారు. ఎంతసేపు వైసిపి నాయకుని ఇల్లు పడగొట్టాలా వాటర్ ప్లాంట్ లేపాలా హెూటల్స్ పడగొట్టాలా అనేలా కడపలో పరిపాలన సాగుతుందన్నారు. డిఆర్సి సమావేశంలో కడప అభివృద్ధి పై మాట్లాడుతారు కాని మన డిఆర్సి మీటింగ్లో వైసీపీ నాయకులపై కక్షపూరితలను మాట్లాడుకుంటారని రివ్యూలో కూడా అదే పదంలో ముందుకెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల తీరు కూడా మారాలన్నారు అందరిని చట్టం ముందు కూర్చోబెడతామని తెలిపారు. నగరంలో ఏ స్టేషన్ కు వెళ్లినా ఎస్పై బిజీ అని చెప్తున్నారు నగరంలో విచ్చలవిడిగా బెల్టు షపులు జూదం నడుపుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలు మానాలని హితవు పలికారు లేకపోతే ప్రజలు సమయం కోసం ఎదురుచూస్తున్నారని తగిన గుణపాఠం చెప్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కడప నగర మేయర్ కే సురేష్ బాబు, వైయస్సార్ జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, నాయకులు రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, కార్పొరేటర్లు కో ఆప్షన్ సభ్యులు జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు ముఖ్య నాయకులు మహిళా నాయకురాలు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

వ్యవసాయ పనిముట్లు పంపిణీ

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్, గోపవరం మండలాలకు చెందిన రైతులకు 50శాతం సబ్సిడీపై యాంత్రికరణ పథకం కింద వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు సస్యరక్షణ పరికరాలు ట్రాక్టర్ ఆధారిత పని ముట్లు రైతు వాటా చెల్లించిన వారికి ఈ రోజు వివిధ సరఫరా దారులు సహాయ వ్యవసాయ సంచాలకులు, బద్వేల్ వారి కార్యాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఇందులో బ్యాటరీ స్ప్రే యర్లు, పవర్ స్ప్రేయర్లు, రొట వెటర్, గొర్రు, గుంటక, మడకల ఉన్నవి.కావున అవసరమైన ఇతర రైతులు కూడా సంబంధిత రైతు సేవా కేంద్రం లేదా మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో గాని సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ భూమి - ఇంటి స్థలం కబ్జా

విశాలాంధ్ర-నందలూరు: రాజంపేట మండలం తొగురుపేట గ్రామపంచాయతీ పరిధిలోని సాలిపేట గ్రామంలో భీము భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి సుమారు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమితో పాటు, దాదాపు ఏడు సెంట్లకు పైగా ఇంటి స్థలాన్ని ఆక్రమించి దర్జాగా ఇంటిని నిర్మించాడు. 2021వ సంవత్సరంలో అన్నమయ్య డ్యాం కొట్టుకొని పోయి వచ్చిన వరదల కారణంగా తొగురుపేట గ్రామ పంచాయతీ మొత్తం ముంపునకు గురి అయింది. వరదల కారణంగా పలు ఇల్లు చాలామటుకు నేలమట్టమయ్యాయి. ఆ సమయంలో వరద బాధితులకు ప్రభుత్వం ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని ఉచితంగా అందజేసింది. అందులో భాగంగా భీము భాస్కర్ రెడ్డికి ప్రభుత్వం 8వ నెంబర్ ప్లాట్ ను కేటాయించడం జరిగింది. కానీ ఈ వ్యక్తి 9వ నెంబర్ ప్లాట్ తోపాటు మరికొంత జాగాను ఆక్రమించి అందులో ఇంటిని నిర్మించుకున్నాడు. ఇది కాక 50 సంవత్సరాల క్రితం సాకలోళ్ళ మాన్యం కింద సుమారు రెండున్నర ఎకరా మూడు కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. ఆ భూమిని బలవంతంగా తీసుకోవడంతోపాటు బండి రేవుకు వెళ్లే దారిలోని మరికొంత ప్రభుత్వ భూమిని ఆక్రమించడం జరిగింది. సుమారు 14 పల్లెల గ్రామాల పశువులు, ప్రజలు ఈ దారి గుండా రాకపోకలు సాగించేవారు. ప్రస్తుతం భీము భాస్కర్ రెడ్డి బండి రేవుకు వెళ్లే దారిని మూసివేసి కబ్జా చేయడం జరిగింది. మొత్తం ఈ కబ్జాలపై గాడి శివారెడ్డి అనే వ్యక్తి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

గర్భిణులకు పోషకాహారంపై అవగాహన

- అంగన్వాడి సూపర్వైజర్ ప్రత్యూష

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో గర్భవతులకు పోషకాహారంపై బాలింతలకు చిన్నారులకు పోషకాహారం పైన అవగాహన సదస్సును అంగన్వాడీ సూపర్వైజర్ ప్రత్యూష చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి పంచాయతీలోని గొల్లపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు చిన్న పిల్లలకు పోషకాహారంపై హాస్పటల్ సిబ్బందితో కలిసి కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అంగన్వాడిసూపర్వైజర్, ప్రత్యూష మాట్లాడుతూ వెయ్యి రోజుల గర్భవతులకు కాలమ్, 270, బాలింత నుండి రెండు సంవత్సరాలు, తీసుకున్న పోషక ఆహారం ఆహార ప్రణాళికలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు పైనరాష్ట్ర ప్రభుత్వం ప్రతి అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు గర్భవతులకు బాలింతలకు నాణ్యమైన పోషక ఆహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని వాడి కేంద్రంలో గుడ్లు పాలు మంచి పోషకాహారం అందించడం గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు బిడ్డలకు తల్లి పాలు షకాహారం ఉంటుందని బిడ్డకు పోత పాలు పోయొద్దని తల్లిపాలే చేస్తామన్నారు చిన్నారుపిల్లలకు అంగన్వాడీలో మంచి పోషక ఆహారంతో పాటు పాలు గుడ్లు ఆకుకూరలు కూరగాయల వంటి పిల్లలు ఎదుగుదల ఆగుతారని ప్రతి వారంలో హాస్పిటల్లో సిబ్బంది ద్వారా వైద్య పరీక్షలు ఉంటాయన్నారు వారు పేర్కొన్నారు గర్భవతులు గర్భం దాల్చిన అంటి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలన్నారు అంగన్వాడి కేంద్రంలో వారి వివరాలను నమోదు చేయడం జరుగుతుందని బాలింతలు చిన్నపిల్లల డేటాను నమోదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు బాలింతలు గర్భవతులు పిల్లల తల్లిలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు మార్పు కోసం ముందుండాలి

'ఉమెన్స్ థ్రైవ్ ఏపీ' పాట విడుదల చేసిన రషీదా బేగం షేక్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: మహిళలు అన్నిటిలో ముందుండాలనే సందేశంతో, వారి చైతన్యం కోసం కృషిచేసే లక్ష్యంతో ఉమెన్స్ థ్రైవ్ ఏపీ ఫౌండేషన్ రూపొందించిన ప్రత్యేక పాటను బుధవారం కడప ప్రెస్ క్లబ్లో ఘనంగా విడుదల చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమెన్స్ థ్రైవ్ ఏపీ ఫౌండర్ రషీదా బేగం షేక్ పాటను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉమెన్స్ థ్రైవ్ కడప జిల్లా కమిటీ డైరెక్టర్ మహినూర్ షేక్ అధ్యక్షతన ఈ సందర్భంగా రషీదా బేగంషేక్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక, ఆరోగ్య, విద్యా అభివృద్ధికి తోడ్పడటం, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడమే మా లక్ష్యం. ఉచిత ఆన్లైన్ కోర్సులు, వైద్య శిబిరాలు, ఆరోగ్య పరిరక్షణ శిబిరాల ద్వారా మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచేలా పనిచేస్తున్నాం" అన్నారు. ఉమెన్స్ థ్రైవ్ ఏపీ కో-ఫౌండర్ రాధ, డైరెక్టర్లు అశ్విని, ప్రసన్నలక్ష్మి, ఎస్.ఆర్.దేవి లు మాట్లాడుతూ. కువైట్లో స్వయంగా అధ్యక్షురాలిగా కొనసాగుతున్న రషీదా, మహిళల కోసం పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ, రాష్ట్రాభివృద్ధిలో మహిళల పాత్రను పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ ఉమెన్స్ థ్రైవ్ ఏపీ ఆశయాలపై ప్రశంసలు పలికారు.సంస్థ డైరెక్టర్లు తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతూ "మహిళల అభివృద్ధి అనేది సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుంది" అని తెలిపారు. ఈ సమావేశంలో ఆప్ కి అవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బూల్ బాషా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ గౌస్ పీర్, సంఘ సేవకులు సలావుద్దీన్, తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు లయన్ మన్సూర్ అలీ ఖాన్, ఇండియన్ యూనియన్ ముస్లిం పార్టీ జిల్లా అధ్యక్షులు అలీ షేర్ న్యామతుల్లా అఖిల రామతున్నిస్సా తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం

- కడప ప్రజల రుణం తీర్చుకుంటాం
- శ్రీనివాసుల రెడ్డి, మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అన్ని నెరవేర్చేందుకు తమ వంతు కృషి చేస్తామని కడప ప్రజల రుణం తీర్చుకుంటామని కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ మాధవి రెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి లు అన్నారు. బుధవారం కడప నగరంలోని లా కాలేజ్, షామీరియా మజీద్ ఉన్న నూతనంగా ఏర్పాటు చేయనున్న బిర్జీలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రవీంద్ర నగర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి దాదాపు 20 కోట్ల రూపాయలతో బిర్జీల నిర్మాణానికి జీవో తీసుకురావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ బ్రిడ్జిలు టెంకాయలకు కొట్టడం వరకే పరిమితం అయ్యాయని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో నాయకులు ప్రజల అభివృద్ధి ని పక్కనపెట్టి దోచుకోవడం దాచుకోవడం లాంటి కార్యక్రమాలు చేశారని ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. త్వరలో ఈ బ్రిడ్జిలకు టెండర్లు పిలిచి ఆరు నుండి 8 నెలల కాల పరిమితిలో పనులు పూర్తిచేసి ప్రజలకు ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో పరిపాలన చేసిన నాయకులు బుగ్గ వంకను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బుగ్గ వంకలో కంపచెట్లు ఏపుగా పెరిగి దోమల అధికంగా ఉత్పత్తి అయి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని తెలిపారు. ఈనెల 12వ తేదీన అల్మాస్పేట బ్రిడ్జి నుండి బుగ్గ వంకను క్లీన్ చేసే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జియోద్దీన్, సుబ్బరాయుడు, ఖాజా పీర్, లయన్ మన్సూర్ అలీ ఖాన్, డాక్టర్ జిలాని, జిలాని భాష, ఓబుల్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పోలీసు మృతి

విశాలాంధ్ర-రాయచోటి: మదనపల్లి తాలూకా పోలీస్టేషన్లో కోర్టు కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న జయప్రకాష్(41) రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. విధి నిర్వహణలో పోలీస్ మృతి చెందడం తీవ్ర బాధాకరమని జిల్లా ఎస్పీ విద్యా సాగర్ నాయుడు జయప్రకాష్ కుటుంబానికి దహన సంస్కారాలకు లక్ష రూపాయలు జయప్రకాష్ భార్య కిరణ్మయికి పోలీస్ అధికారులు అందజేశారు. చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం చింతమాకుల పల్లె పంచాయతీ బోయప్పపల్లిలో జయప్రకాష్ స్వగ్రామం కావడంతో భౌతికకాయాన్ని అక్కడికి తరలించి ఆయన భౌతిక కాయానికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భౌతికయాన్ని తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరమణ, చౌడేపల్లి ఎస్సై నాగేశ్వర రావు, పోలీస్ సిబ్బంది సంతాపం తెలిపారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు అరెస్ట్

రూ.3లక్షల 10వేల నగదు, 23సెల్ ఫోన్లు స్వాధీనం: డీఎస్పీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు సబ్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న 23మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.3లక్షల 10వేల నగదు, 23సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ పుతి భావన పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం డీఎస్పీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ ఆదేశానుసారం క్రికెట్ బెట్టింగ్‌ను జిల్లాలో రూపుమాపేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అందులో భాగంగా ప్రొద్దుటూరులో క్రికెట్ బెట్టింగ్ ఆన్‌లైన్ ద్వారా, బెట్టింగ్ యాప్ ద్వారా నిర్వహిస్తున్న పుత్తా గిరిష్ అనే వ్యక్తి కొంతమందిని సభ్యులుగా చేర్చి ఆన్‌లైన్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్న 40మందిని గుర్తించడం జరిగిందన్నారు. వారిలో 18మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అలాగే కోనేటికాల్వ వీధికి చెందిన షేక్ బాబుషరీఫ్ అలియాస్ మంచు, పించాల జనార్ధన్ రెడ్డి, భూమిరెడ్డి నాగార్జున రెడ్డి, వేంపల్లి సుదర్శన్ రెడ్డి, శ్రీరాం సుబ్బరాయుడులను ఇస్లాంపురం వద్ద ఐపీఎల్ సీజన్‌లో బెట్టింగ్ నిర్వహిస్తూ పట్టుబడ్డారన్నారు. ఆన్‌లైన్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తున్న 40మందిలో 23మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 3లక్షల 10వేల నగదు, 23సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 23మందిని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ రెడ్డి, టూటౌన్ సీఐ సదాశివయ్య, త్రీ టౌన్ సీఐ గోవిందరెడ్డి, రూరల్ సీఐ మద్దిలేటి, ఎస్ఐలు శ్రీనివాసులు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజక వర్గంలోని మున్సిపాలిటీలో మరియు మండలాల్లో ప్రజల నుంచి ఏ విషయం పై నుంచి అయినా ఫిర్యాదులు వచ్చిన వాటిని సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణం లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నియోజక వర్గంలోని ప్రజలతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లోని ఆయా సమస్యలపై భూపేష్ రెడ్డికి ప్రజలు వినతులు అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్ చేసి నియోజక వర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా వెంటనే పరిష్కరించి, ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పు కోవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

12,13 తేదీల్లో ఆసర్లగంగమ్మ జాతర



విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రం నడింపల్లి బలిజపల్లి సరిహద్దు ప్రాంతంలో పవిత్ర కుషావతి నదీ తీరన వెలసిన శ్రీ ఆసర్లగంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవం ఈనెల 12,13 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అందులో భాగంగా గత రెండు రోజులుగా అమ్మవారిని సోలెం తిప్పుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 12 వ తేదీ శనివారం సిద్దలకూడు నైవేద్యంతో తిరుణాల మహోత్సవానికి అంకురార్పణ చేసి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ,విశేష పూజలు అదే రోజు అర్ధరాత్రి విద్యుత్ దీపాల అలంకరణతో ముస్తాబు చేసిన చాందినీబండ్ల గ్రామోత్సవం, చక్కభజనలు,కోలాటాలు,బాణాసంచా డప్పు వాయిద్యాల మధ్య భక్తజనసందోహంతో నిండు తిరుణాలగా మారుతుంది. 13 వ తేదీ ఆదివారం ఉదయం మహిళలు బోనాల రూపంలో మొక్కులు చెల్లించుకోగా, చివరి అంకం అసోధుని కథతో తిరుణాల మహోత్సవం ముగుస్తుంది.

అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్వీ సాగర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అంబేద్కర్ సేన ఆల్ ఇండియా సెక్రటరీ రెడ్డిమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్వీ సాగర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఈ సందర్భంగా ఎన్వీ సాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ సేనను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. తనకు ఈ గొప్ప బాధ్యతను అప్పగించినందుకు ఆల్ ఇండియా సెక్రటరీ రెడ్డిమల్ల శ్రీనివాస్‌కి, రాష్ట్ర కన్వీనర్ దప్పెల్ల దేవదాసుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ సేన అభ్యున్నతికి, సామాజిక సమానత్వం కోసం ప్రతి స్థాయిలో పనిచేస్తానని ఆయన అన్నారు.

మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థకు ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్

విశాలాంధ్ర- పీలేరు:- సుదీర్ఘ కాలంగా పలు సేవలతో పాటు, కఠినమైన కరోనా సమయంలోమేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ చేసిన సేవలు అమోఘం. దింతో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ (మునుపటి పేరు సోమలరాజు ఫౌండేషన్) డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అంకితభావంతో సేవలందిస్తున్న ఉపాధ్యాయులు మరియు ఎన్జీవోలను సత్కారం తో పాటు అవార్డును రేపు విజయం ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, చిత్తూరు నందు పీలేరు మేము సైతం సమాజం కోసం స్వచ్ఛంద సంస్థ చేర్మెన్ వ్యవస్థాపకులు షాహీన్ షా కు ఏ.పీ.జే. అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్ వరించింది.

రసాభాసాగా కౌన్సిల్ సమావేశం

రోడ్ల విస్తరణ చేసి తీరుతాం-ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని పురపాలక సంఘంలో కౌన్సిల్ సాధారణ సమావేశం రసాభాసగా జరిగింది. మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మీదేవి అనారోగ్య కారణాలతో సమావేశానికి గైర్హాజరు అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున సమావేశానికి అధ్యక్షత వహించాల్సిందిగా వైస్ చైర్మెన్ ఖాజాను ఆహ్వానించారు. ఇంచార్జ్ చైర్మెన్ సీఎస్ ఖాజా అధ్యక్షతన సాధారణ మున్సిపల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఫిషియో సభ్యులుగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి హాజరయ్యారు. మున్సిపల్ అధికారులు 53అంశాలతో కూడిన సాధారణ అజెండాను పొందుపరిచారు. పాలకమండలి సమావేశంలో అధికారులు, కౌన్సిలర్లు, పాత్రికేయులు తప్ప ఇతర వ్యక్తులు ఎవరున్నా బయటికి వెళ్లిపో వాలని ఆదేశించడంతో ఈ అంశంపై కౌన్సిల్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఇంచార్జ్ చైర్మెన్ ఖాజా సమావేశాన్ని 20నిమిషాల పాటు వాయిదా వేశారు. అనంతరం ప్రారంభమైన సమావేశంలో పలు కీలక అంశాలపై సభ్యుల మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ మాట్లాడుతూ తన వార్డుల్లో ఆక్రమణలు జరుగుతున్నాయని, కొన్ని నెలల నుండి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని తక్షణమే కొలతలు వేయించాలని కోరారు. అందుకు స్పందించిన చైర్మెన్ తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కొర్రపాడు రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన నేపధ్యంలో 21వ వార్డు కౌన్సిలర్ నాగేంద్రా రెడ్డి తన బంధువులకు చెందిన సమాధులను తమ అనుమతి లేకుండా మున్సిపల్ అధికారులు ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఈ అంశంపై ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి స్పందిస్తూ పట్టణంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం ఎన్ని అడ్డంకులు వచ్చినా రోడ్ల విస్తరణ పనులు చేసి తీరుతాం అని తెలిపారు. అలాగే తాత్కాలిక కూరగాయాల మార్కెట్ రుసుములు వసూలు చేసేందుకు చేసిన వేలంపాట అంశంతో పాటు గతంలో జరిగిన సమావేశాన్ని సవాల్ చేస్తూ మున్సిపల్ చైర్‌పర్సన్ హైకోర్టును ఆశ్రయించిన నేపధ్యంలో ఈ అంశాన్ని వాయిదా వేయాలని వైకాపా సభ్యులు తెలుపగా టిడిపి సభ్యులు అంశాన్ని ఆమోదించాలని పట్టుబట్టారు. అదేవిధంగా మరికొన్ని అంశాలను వైసీపీ సభ్యులు ఆమోదం తెలుపగా టిడిపి సభ్యులు వ్యతిరేకించారు. వివిధ రకాల అభివృద్ధి పనుల ఆమోదంలో ఎక్కువ శాతం లెస్‌కు వేసి కాంట్రాక్టర్లకు మాత్రమే ఆమోదం తెలపాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు. మున్సిపాలిటీలో ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కౌన్సిల్‌పై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ప్రవీణ్‌కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో బుధవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఇవ్వబోయే నామినేటెడ్ పదవులలో ఆఖరులో పార్టీ మారినవారికి కాకుండా కష్టకాలంలో 4సంవత్సరాల పాటు పార్టీ కోసం పనిచేసిన వారికే స్థానం కల్పించాలని కోరారు. ప్రొద్దుటూరు మార్కెట్ నిర్మాణం కోసం మున్సిపాలిటి నిధుల కొరత కారణంగా ప్రభుత్వమే నిధులు ఇచ్చి పూర్తి చేయాలని కోరారు. ప్రొద్దుటూరు అభివృద్ధి కోసం రూ.500కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలపైన సిట్ వేసి విచారణ జరిపించాల్సిందిగా కోరారు. ఈ సంధర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తులను ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

హనుమంత వాహనంపై

శ్రీ సీతారామలక్ష్మణుల విహారం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం రాత్రి విశేషమైన హనుమంత వాహన సేవ వైభవంగా జరిగింది. శ్రీ సీతారామ లక్ష్మణులు ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిరోహించి పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి దర్శించుకున్నారు. త్రేతాయుగంలో రామభక్తునిగా, భగవద్భక్తులలో అగ్రగణ్యుడుగా ప్రసిద్ధిగాంచిన వారు హనుమంతుడు. రాముడు భక్తాగ్రగణ్యుడైన హనుమకు ఆత్మతత్త్వాన్ని బోధించినట్లు ప్రాచీన వ్యాయం ద్వారా తెలుస్తోంది. హనుమంతుడు తనను సేవించే భక్తులకు ఆత్మోన్నతిని ప్రసాదిస్తున్నారు. దాసభక్తికి ప్రతీకగా స్వామివారు హనుమంత వాహనంపై ఊరేగుతు న్నారు. వాహన సేవలో డిప్యూటీ ఈఓ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలలో ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా బుధవారం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో తిరుపతి తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కోదండరామ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ (హోంశాఖ) సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిధున్ రెడ్డి,రైల్వేకోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ప్రజా ప్రతినిధులకు టిటిడి వేదపండితులు ఆలయ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా స్వాగతం పలికారు.పూర్ణ కుంభం తో ఆశీర్వదించారు.అనంతరం ధ్వజ స్థంభం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

వేతనాలు ఇవ్వండి

విశాలాంధ్ర-వేంపల్లి: తమకు తక్షణమే వేతనాలు ఇవ్వాలని పారిశుధ్య కార్మికులు ప్రకాశం, ప్రేమకుమార్, తిరుపతమ్మ, ఓబులేసులు కోరారు. వారు మాట్లాడుతూ కష్టం నెలలు తరబడి జీతలు కూడా ఇవ్వని వైనం వాళ్ళు ఎంత వేడుకున్నా అధికారులు పట్టించుకోలన్నారు. ప్రస్తుతం దయనీయస్థితిలో కాలం గడుపుతున్నామన్నారు. ఇదుగులు కరెంటు చార్జీలుపుట గడవడానికి కూడా చాలా కష్టంగా ఉందని చెపుతున్నారు ఈ సమస్యని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయిన ఇంకా 4.5 రోజులు ఉండండి జీతాలు వస్తాయని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని వాపోయారు. పంచాయతీ వాహనలు కూడా చెడిపోయి పక్కన ఉన్న పట్టించుకోలేదన్నారు. ఆటోలు సైతం బ్యాటరీలు లేక చేతులతో తోసుకొని స్టాట్ చేసుకుంటున్నారు ట్రాక్టర్ డీజిల్ పైపు పోయి డీజిల్ వృధాగా బయలకు వెళ్తున్నా కూడా అధికారులు ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా తమకు రావాల్సిన వేతనాలు తక్షణమే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

జీవస్నేహపూరిత ఉత్పత్తులను సృష్టించిన లయోలా

విశాలాంధ్ర- పులివెందుల: స్థానిక లయోలా కళాశాలలో బుధవారం విద్యార్థులు జీవ స్నేహపూరిత ఉత్పత్తులను సృష్టించారు. విద్యార్థులు వారి ప్రతిభా, సృజనాత్మకతను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడే దిశగా వినూత్నమైన ఉత్పత్తులను రూపొందించారు. పునర్వినియోగపరచగల పదార్థాలను వినియోగిస్తూ నిషేధిత ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించగల వాటిని తయారు చేశారు. వీటిని రూపొందించిన విద్యార్థులను ప్రిన్సిపల్ జోజిరెడ్డి, కో ఆర్డినేటర్ రమణారెడ్డి, హిమజలు అభినందించారు.

వైఎస్సీపీ మండల ఉపాధ్యక్షుడిగా చాట్ల బయన్న

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె మండల వైయస్సార్సీపి ఉపాధ్యక్షునిగా చాట్ల బయన్న ఎన్నికయ్యారు. బుధవారం వైసీపీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి, తనపై నమ్మక ముంచి ఇంత పెద్ద బాధ్యత ను అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బయన్న మాట్లాడుతూ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు తనవంతు పాత్ర సమర్థవంతంగా పోషిస్తానన్నారు. టీడీపీ మోసపూరిత సూపర్ సిక్స్ పథకాల పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లి వాటి అమలుకు పోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టి, ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం తీసుకొస్తామని తెలియజేశారు. రెడ్ బుక్ రాజ్యాంగం, అక్రమ కేసులు, అరెస్టులకు భయపడేది లేదని, మండల కార్యకర్తలకు మనోధైర్యంగా ఉంటామని స్పష్టం చేశారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే విజయవంతం చేద్దామని, పోరాట స్ఫూర్తితో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక-కార్పొరేట్ అనుకూల విధానాలపై ఉద్యమిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. మంగళవారం రాయచోటి స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఆనాడు ఎనిమిది గంటల పని దినాలు కోసం పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న పనిదినాలను నేడు కార్మిక ఓట్లతో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్ని గంటలు పెంచి కార్మిక శ్రమను దోచుకోవడమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తోందన్నారు. విధానాలను నిరసిస్తూ మే 20వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను అన్నమయ్య జిల్లాలో విజయవంతం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం భాషా,హరి, అశోక్, శంకరమ్మ, రమణమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై సుధాకర్ టిడిపి పార్టీ కార్యకర్త

విశాలాంధ్ర-రాయచోటి: రాప్తాడులో లింగమయ్య కుటుంబానికి పార్టీ అండగా భరోసా ఇవ్వడానికి వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పోలీసులు భద్రత కల్పించడంలో వైఫల్యం చెందారని రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ పేర్కొన్నారు. జిల్లా వైయస్సార్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిన్న సత్యసాయి జిల్లా డిరామగిరి మండలం ఎస్సై సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నీతి నిజాయితీ అని పెద్దపెద్ద డైలాగులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శివశంకర్ యాదవ్, బుజ్జిబాబు, పలువురు పాల్గొన్నారు.

పేదోళ్ళ సొంతింటిపై చిత్తశుద్ధి లేని కూటమి ప్రభుత్వం

అర్హులైన వారందరికీ ఇల్లు, ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలి

లబ్ధిదారులకు టిడ్కో ఇండ్లు ఎప్పుడు ఇస్తారో ! -సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పేదవాడి ఇళ్ల గురించి గొప్పగా చెప్పే పాలకులు చేతల్లో విఫలమవుతున్నారని, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇళ్ల సమస్యలను నిర్దిష్ట కాలపరిమితితో పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. ఎర్రగుంట్ల మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ నేతృత్వంలో అర్హులైన వారందరికీ రెండు సెంట్ల ఇళ్ళ స్థలాలు, టిడ్కో ఇల్లు ఇవ్వాలని మాట్లాడుతూ ఇళు ్ల లేని పేదలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, పెండింగ్ పనులను పరిపూర్తి చేసి లబ్ధిదారులందరికీ టిడ్కో ఇండ్లు వెంటనే స్వాధీనం చేయాలని సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టిందన్నారు. ప్రభుత్వం టిడ్కో సంస్థ ద్వారా ఇండ్లు నిర్మాణం చేపట్టినా గత జగన్ ప్రభుత్వం వాటిని లబ్ధిదారులకు అందజేయలేదని ఇప్పటికైనా టిడ్కో ఇండ్లు లబ్ధిదారులకు అందజేసి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయించిందని అయితే కొన్ని షరతులు ఉన్నాయని అర్హులైన పేదలందరికీ షరతులు లేకుండా ఇంటి స్థలం ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఈ విషయంపై గత నెలలో అన్ని మండల రెవెన్యూ, జిల్లా కలెక్టర్‌కు అర్జీలు సిపిఐ ఆధ్వర్యంలో అందజేశామని అర్జీలు అన్నింటినీ పరిశీలించి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం, ఇళ్లు మంజూరు చేయాలన్నారు. సచివాలయం పరిధిలో, తాసిల్దార్ కార్యాలయాల్లో, అధికారులు పేద ప్రజల నుంచి ఇళ్ల స్థలాలు అర్జీలు స్వీకరించే కార్యక్రమం చేపట్టాలన్నారు. పేదోళ్ల ఇళ్ల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ఎంవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్లో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణాన్ని కాంట్రాక్టర్లు వెంటనే పూర్తి చేయాలని మౌలిక వసతులు కల్పించాలని, టిడ్కో ఇళ్లకు మరమ్మత్తులు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు. నూతనంగా ఇంటి స్థలం లేని వారు, రేషన్ కార్డు లేని వారికి, అలాగే పెన్షన్లు కొత్త వాటికి అప్లికేషన్లు తీసుకొని అర్హులైన వారికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి శరత్, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు ఎన్ వెంకట్ రాముడు, సిపిఐ మండల సమితి సభ్యులు బియమ్ షరీఫ్, బి. ప్రతాప్, ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు గంగమ్మ, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు లీలకృష్ణా, ఎన్టీఆర్ నగర కాలనీ వాసులు బ్రహ్మం రెడ్డి, గురువయ్య, శివారెడ్డి, మహేష్, ఈశ్వరయ్య, చిలమకూరు మహిళా సమాఖ్య నాయకురాలు అనురాధ జగనన్న కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- పీలేరు: పీలేరులో ఘనంగా ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు,, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమృత తేజ.మద్దెల, మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిని 2011 డిసెంబర్‌లో కళాశాలలో ఎన్ఎస్ యుఐ అధ్యక్షుడిగా ఎన్నికై ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసి పలు సేవ కార్యక్రమలు చేశామని అన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరి సహకారం తనకు అందించారాని వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

వీడలేమంటూ...విడిపోతున్నాం...

- ఇంజనీరింగ్ విద్యార్థులు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రా నిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇంజనీరింగ్ విద్యలో ప్రతి విభాగానికి సమాన ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, వివిధ విభా గాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా యు.ప్రతాప్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో కమలాపురంలో విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా కొండాపురంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నీటి సమస్య తలెత్తకుండా చూడండి: సర్పంచ్

విశాలాంధ్ర- పీలేరు: -పీలేరులో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తెలిపారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఛాంబర్‌లో వాటర్ మాన్స్, కార్మికులతో సమావేశం నిర్వహించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రతి నాలుగు రోజులకు ఒకసారి నీటిని ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబెర్ విక్టరీ వెంకటరమణ రెడ్డి, అభిద్, శ్రీనాథ్ రెడ్డి, ఫర్మాష్, వాటర్మన్ వెంకటరమయ్య, యల్లప్ప, బివి. రమణ, వై ఎస్. మస్తాన్, సుబ్రహ్మణ్యం, నాగరాజా పాల్గొన్నారు.

నేడు అంకాలమ్మ గుడి వద్ద బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర- వల్లూరు : వల్లూరు మండల కేంద్రంలో తూర్పు భాగంలో వెలిసిన శ్రీ అంకాలమ్మ దేవి తిరణాలను పురస్కరించుకొని ఈనెల 10వ తేదీ గురువారం ఉదయం బండలాగుడు పోటీలు నిర్వహిసు ్తన్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంకాలమ్మ దేవి తిరుణాల బుధవారం రాత్రి నుండి ప్రారంభమైనది. గురువారం ఉదయం 8 గంటలకు కుంకుమ బండ్లు, బోనాలు సమర్పించనున్నారు. అనంతరం బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. 11వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు కొర్ల బండి తిరుగుతుందన్నారు. భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

బ్రహ్మ సాగర్‌లో గుర్తుతెలియని మృతదేహం

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని కేంద్ర పరిధిలోనే బ్రహ్మ సాగర రిజర్వాయర్లు గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లుగా సమాచారం రావడంతో బ్రహ్మంగారిమఠం ఎస్సై, చంద్రశేఖర్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి పరీక్షలు అని పచ్చే పద్దారు ప్రమాద సాగర్ లో పడి ఉంటాడా లేదా తను ఆత్మహత్య పాల్గొన్నాడని విచారణ చేపడుతున్నారు పూర్తి వివరాలు తెలియాల్సినది ఉంది.

ఒంటిమిట్టలో ముమ్మరంగా పారిశుధ్య పనులు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట :ఆంధ్ర భద్రాద్రిగా పేరు గాంచిన ఏకశిలా నగరం అయినటు వంటి ఒంటిమిట్ట గ్రామంలోశ్రీ కోదండరామ స్వామి ఉత్సవాల సందర్భం గా గత కొన్ని రోజుల నుండి జిల్లా పంచాయతీ అధికారి వారి సూచనలు సలహాలు మేరకు గ్రామంలో వీధిలైయందు దాదాపు రోజు 60 మంది కూలీలతో పారిశుధ్యపు పనులు పంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆధ్వర్యంలో జరుగుతున్నవి. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారులుగా పదిమంది ఈవో పిఆర్ అండ్ ఆర్డీలు 30 మంది పంచాయతీ కార్యద ర్శులు పారిశుద్ధ్యపు పనులను పర్యవేక్షిస్తు న్నారు వీరిపై డివిజనల్ పంచాయతీ అధికారులుజిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి పర్యవేక్షిస్తున్నారు.

పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించారు,మండల పరిధిలోని తిమ్మ సముద్రం దేవలాలమిట్ట శ్రీ ఆంజ నేయస్వామి, పేదినేని కాలువ శ్రీ నాగారపమ్మ తల్లి, ఆలయాలల్లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌తో పాటు తోటి విద్యార్థులు సింగపూర్ లో జరిగిన అగ్నిప్రమాదం సంఘటనలో గాయపడిన అందరు త్వరగా కోలుకోవాలని జనసేన పార్టీ నాయకులు రామా శ్రీనివాసులు,వీర మహిళ సుగుణమ్మలు,ప్రతేక పూజలు నిర్వహించారు.

ఒంటిమిట్ట శ్రీసీతా రాముల కల్యాణానికి తిరుమల లడ్డూ సిద్ధం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట:ఒంటిమిట్ట శ్రీ సీతా రాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు సిద్ధమ య్యాయి. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్ - 2లో బుధవారం శ్రీవారి సేవకుల సహకారంతో లడ్డూల ప్యా కింగ్ నిర్వహించారు. డిప్యూటీ ఈవో (జనరల్) శివప్రసాద్, ఏఈవో బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది మహిళా, పురుష శ్రీవారి సేవకులు 70 వేల లడ్డూలను ప్యాకింగ్ చేశారు.కడపజిల్లా ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల మధ్య అత్యంత వైభవంగా జరిగే రాష్ట్ర పండుగ శ్రీ సీతా రాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సేవా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌సి కన్స్ట్రక్షను బ్లాక్ లిస్టులో పెట్టాలి: సిపిఐ

విశాలాంధ్ర - జమ్మలమడుగు : నేషనల్ హైవే రోడ్డు పనులు నిర్వహిస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎస్.ఆర్.సి కన్స్ట్రక్షన్ను బ్లాక్ లిస్టులో పెట్టాలని సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం జమ్మలమడుగు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నందు విలేకరులతో వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా ఎస్.ఆర్.సి కన్స్ట్రక్షన్ పనులు చేపడుతుందని అయితే పనులు చేపట్టే విషయంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. వాహనదారులు ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని కాకుండా ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నారని వాపోయారు. జమ్మలమడుగు ప్రాంతంలో ఎక్కడపడితే అక్కడ బ్రిడ్జిలు నిర్మించే క్రమంలో బస్సులు ఇతర వాహనాలు పోవుటకు అనువైన రోడ్డు నిర్మించుకోకుండా ఏదో ఉందిలే అన్నట్టుగా రోడ్డు వేసి మామ అనిపిస్తున్నారని తెలిపారు.ఇలా చేయడం వల్ల ఎస్. ఉప్పలపాడు సమీపంలో గత రెండు నెలల క్రితం అక్కంపల్లి కు చెందిన ఒక వ్యక్తి బైక్ నుండి కింద పడి మరణించిన ఘటన మరువక ముందే నిన్నటి దినమున ఆర్టీసీ బస్సు ఉప్పలపాడు సంబంధించిన ట్రాక్టర్ ఢి కొనడం జరిగిందని వాపోయారు. ఇది కేవలం ఎస్.ఆర్.సి కన్స్ట్రక్షన్ బ్రిడ్జిలు నిర్మించే దగ్గర సరైన రోడ్డు వేయకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. పరవేక్షించాల్సిన ఎన్.హెచ్ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు కళ్ళుండి గుడ్డివార్ల వ్యవహరిస్తున్నారని వారన్నారు. వెంటనే సంబంధిత నేషనల్ హైవే ఉన్నతాధికారులు స్థానిక ఎన్.హెచ్ అధికారుల పైన ఎస్ఆర్సి కన్స్ట్రక్షన్ పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేషనల్ హైవే ఉన్నతాధికారులు స్పందించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేర్పడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించి మరిన్ని కొత్త రైళ్లను నడపాలి

గుంతకల్ డిఆర్‌యుసిసి సమావేశంలో ఎమ్మెల్సీ వినతి

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమ ప్రాంత ప్రజల కోసం గతంలో రద్దుచేసిన పాత రైళ్లను పునరిద్ధరిస్తూ మరిన్ని కొత్త రైళ్లను నడపాలని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజరుకు విన్నవించారు. అనంత జిల్లా గుతకల్‌లో బుధవారం నిర్వహించిన డిఆర్‌యుసిసి సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గుంతకల్ రైల్వే డివిజన్ చాలా పురాతనమైందన్నారు. 1956లో ప్రారంభమైన డివిజన్ నాటి నుంచి నేటి వరకు కోట్లాదిమంది ప్రయాణికులను తమ గమ్యాలకు చేర్చడంలో విజయవంతంగా పనిచేస్తోందన్నారు ఇటీవల ఈ డివిజన్‌లో తిరుగుతున్న కొన్ని రైళ్లను రద్దు చేశారని, వీటిని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే గతంలో కొన్ని స్టేషన్లలో ఆగుతున్న రైళ్లను స్టాపింగ్‌ను రద్దు చేశారన్నారు. అవసరమైన చోట పునరుద్ధించాల్సిన అవసరం ఉందని, వాటన్నిటిని పరిశీలించి త్వరి తగతిన నిర్ణయాలు తీసుకొని అనులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముద్దనూరు - ముదిగుబ్బ కొత్త రైల్వే లైను:- కేవలం 65 కిలోమీటర్ల కొత్త రైల్వే లైను నిర్మిస్తే కడప, నంద్యాల జిల్లాల వారికి కర్ణాటక రాష్ట్రంతోనూ, అలానే సత్యసాయి జిల్లాతో అనుసంధానం ఏర్పడుతుందన్నారు. కడప, అనంతపురం, రేణిగుంట, రాయచూర్ రైల్వే స్టేషన్లలో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రిజర్వేషన్ టికెట్స్ ఇచ్చేవారు. ఉన్న ఫళంగా సమయాన్ని కుదించి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటలకు అలాగే సాయంత్రం 4 నుంచి రాత్రి 8గంటల వరకు మాత్రమే రిజర్వేషన్ కేంద్రాన్ని తెరుస్తున్నారు. ఇది ప్రయాణికులకు ఇబ్బందిగా ఉందన్నారు. దీన్ని సరిదిద్ది గతంలో మాదిరీ రిజర్వేషన్ కౌంటర్ సమయాన్ని పునరుద్ధించాలని కోరామ న్నారు. ప్రతినిత్యం కోడూరుకు సుదూర ప్రాంతాల నుంచి వందలాది ప్రయాణికులు వచ్చి పోతుంటారు. ప్రయాణికులకు మరింతగా సౌకర్యం కల్పించుటకు ఈ స్టేషన్లో పై రైళ్లను నిలపాల్సిన అవసరం ఉందన్నారు. కరోనా సయంలో రద్దు చేసిన రైళ్ల పునరుద్ధరణకు ప్రయత్నిస్తామని గుప్తా చెప్పినట్లు తెలిపారు. గతంలో ఉద్యాన రైతులకోసం అనంతపూర్ నుంచి ఢిల్లీకి కిసాన్ రైలును వేసి రద్దు చేశారని దాన్ని పునరుద్ధరించడమో లేక ఢిల్లీకి వెళ్లే రైళ్లకు రెండు ఏసి గూడ్స్ బోగీలను వేయాలని కోరగా దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని డిఆర్ఎమ్ చెప్పినట్లు రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

రేపు కమలాపురంలో ధర్నా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 11వ తేదీన కమలాపురంలోని కార్మికశాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కార్మిక నాయకులు రాధాకృష్ణ తెలిపారు. బుధవారం ఎర్రగుంట్లలో భవన నిర్మాణ కార్మికులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ కార్మిక సమస్యలను ఏకరువు పెట్టారు. వీటి సాధనకు కార్మిక వర్గం ఏకతాటిపై ఉద్యమించడం ద్వారా ఫలితం సాధించవచ్చునని నొక్కివొక్కానించారు. కమలాపురం ధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల ఖాసీంపీరా, సురేష్, రవి, చిరంజీవి, శ్రీనివాసులు, బాబు, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15న మండల పూజ మహోత్సవం

చల్లగా చూడు శ్రీ అంకమ్మ తల్లీ

పార్వతీమాతకు కొనసాగుతున్న ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నడిఊరిలో నూతనంగా పునఃనిర్మించిన శ్రీ అంకమ్మతల్లి (పార్వతీ మాత) దేవాలయంలో ఈ నెల 14, 15 తేదీలలో మండల పూజలు ముగియనున్నాయి. గత నెల 3వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు అత్యంత వైభవంగా పార్వతీమాత విగ్రహ ప్రతిష్ట జరిగింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో భక్తులు నిర్వహిస్తున్నారు. మండల పూజలలో భాగంగా 14వ తేదీ సోమవారం ఉదయం 9.30 నిముషముల నుండి మహా గణపతిపూజ, స్వస్తి పుణఃవాచనం, పంచగవ్యం, ప్రధాన కలశస్థాపన, మహాగణపతి హోమం, నవగ్రహ హోమం వంటి పూజలతో పాటు మహ చండీహోమం జరుగుతుందని నిర్వాహ కులు తెలిపారు. 15వ తేదీ మంగళవారం మహాలింగార్చన, ఏకాదశ రుద్రాభిషేకం, అర్చన, మంగళహారతి వంటి పూజలతో మండల పూజ మహోత్సవానికి ముగింపు పలకనున్నారు. పూజా కార్యక్రమాలలో ఈ ప్రాంత భక్తులు విరివిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడంతో పాటు తీర్థప్రసాదాలు స్వీకరించి ఆమె కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

అనర్థదాయక వ్యర్థాలపై అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లి: కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల మీద అవగాహన ఏర్పాటు చేసినట్టు ప్రిన్సిపల్ డాక్టర్ సి. యోగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలను మరల ఉపయోగించకుండా పారవేసినప్పుడు వాటిని ఎలక్ట్రానిక్ వ్యర్థాలంటారని, వీటి ద్వారా భూమి, నీరు ,వాతావరణం కలుషితమవుతుందని, ఇది పర్యావరణానికి పెనుముప్పుగా మారి వాతావరణ అసమతుల్యత ఏర్పడుతుందన్నారు. ఈ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలను, ఆరోగ్య సమస్యలను నివారించుటకు మూడు ముఖ్యమైన పద్ధతులు అవలంబించాలని పేర్కొన్నారు. అవి వ్యర్థాలను పునరు త్పాదన చేయుట, వాడకము తగ్గించుట మళ్లీ ఉపయోగించుట అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ వ్యర్థాల డస్ట్ బిన్లను తయారు చేసి ,ప్రతి తరగతి గదిలో ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఈ వేస్ట్ ను వేసి కాలుష్య నివారణకు దోహదం చేయాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి ,డాక్టర్ సి .మల్లేశ్వరమ్మ విద్యార్థులకు తెలియజేశారు .ఈ కార్యక్ర మంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన భాగవత పఠనం

విశాలాంధ్ర-లింగాల:లింగాల పంచాయితీ పరిధిలోని ఎగువ లింగాల గ్రామంలో వెలసిన ఆలయంలో వారో రోజులు పాటు నిర్వహించిన భాగవత సప్తాహం బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎస్ డి ఓ టి తేరా పుల్లారెడ్డి భాగవతం గురించి వివరించారు. అలాగే కర్త నాగేశ్వర్ రెడ్డి కూడా భాగవతం గురించి ప్రవచనం చేశారు. చివరి రోజున ఆలయం చుట్టూ కలశ ప్రదర్శన నిర్వహించారు.

సైనిక పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

విశాలాంధ్ర - కలికిరి: స్థానిక మండల కేంద్రంలో బుధవారం మండల ఎంఈఓ 1 అండ్ 2 కరీముల్లా, నాగార్జున ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రహ్మణ్యం సైనిక పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కలికిరి మండలం లోని సైనిక పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల, సుజిత్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలను ,తనిఖీ చేయడం జరిగిందని అన్నారు. అధ్యాపకుల బోధనలను, విద్యార్థుల డిస్పేన్ ను, క్రమశిక్షణ, ఆ పాఠశాలకు సంబంధించి రికార్డులను తనిఖీ చేయగా అన్ని విధాల సంతృప్తికరంగా ఉన్నదని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఐఈఆర్టి జిల్లా కోఆర్డినేటర్ జనార్ధన్, ఆయా పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవనీత కృష్ణాలంకారంలో రామయ్య ముగ్ధమనోహర రూపం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు బుధవారం ఉదయం నవనీత కృష్ణాలం కారంలో రాములవారు ముగ్ధమనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7.30 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. పురాణాల ప్రకారం కృష్ణుడు వెన్నదొంగ. రేపల్లెలో బాలకృష్ణుడు యశోదమ్మ ఇంట్లోనే గాక అందరి ఇళ్లలోకి వెళ్లి వెన్న ఆరగించేవారు. ఈ చిన్నికృష్ణుడి లీలలను గుర్తు చేస్తూ రాములవారు వెన్నకుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అవినీతి జూనియర్ లైన్ మెన్ పై విచారణ

రంగంలోకి విజిలెన్స్ బృందం

విశాలాంధ్ర కథనంతో కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర-గాలివీడు: అవినీతి ఆరోపణలు ఎదుర్కొం టున్న జూనియర్ లైన్ మెన్ రామేశ్వర్ రెడ్డి అక్రమ వసూళ్ళపై విజిలెన్స్ బృందం విచారణ చేపట్టింది. ఏప్రిల్ 4 వ తేదీ విశాలాంధ్ర దినపత్రికలో వెలువడిన "విద్యుత్ శాఖలో మాయగాడు"అనే కథనంపై స్పందించిన జిల్లా అధికారులు విచారణకు ఆదేశించారు. అందులో భాగంగా బుధవారం గాలివీడు మండలంలో ట్రాన్స్కో ఎస్ఈ మధుసూదన్ రెడ్డి నేతృత్వంలో తన సిబ్బందితో కలిసి గాలివీడు పట్టణంలోని చిలకలూరిపేట, ఎగువగొట్టివీడు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. అనంతరం బాధితుల వద్ద నుండి జూనియర్ లైన్ మెన్ ఎంత డబ్బులు వసూళ్ళు చేశారన్న విషయంపై వ్రాత పూర్వకంగా వారి వద్ద నుండి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్నట్లు తెలిపారు. అయితే అధికారులు ఆకస్మికంగా విచారణకు రావడంతో కొందరు కూలీ పనులకు వెళ్లడంతో అందుబాటులో ఉన్న వారు మాత్రమే తమ గోడును విన్నవించుకున్నారు. ఇదే విషయమై అధికారుల దృష్టికి తీసుకురాగా ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే తమ కార్యాలయంలో గానీ చారవాణి ద్వారా గానీ సంప్రదించవచ్చని ట్రాన్స్కో ఎస్ఈ సూచించారు.ఇదిలా ఉండగా అక్రమ వసూళ్ళపై లోతుగా విచారించిన అధికారులు కరెంట్ బిల్లుల రూపంలో ఎంత వసూళ్లు చేశాడు? రీడింగ్ బాక్స్ అమర్చే పేరుతో డమ్మీ బాక్స్ లు బిగించి ఎంత వసూళ్లు చేశాడు?అప్పు పేరుతో ఎంత వసూళ్లు చేశాడు?ఆన్లైన్ బెట్టింగ్ తదితర అంశాలపై క్షుణ్ణంగా వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

సీతారాముల కళ్యాణానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు

భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

విశాలాంధ్ర-కడప క్రైం : ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ నెల 11న శుక్రవారం నిర్వహించనున్న సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. రెండు వేలకు మంది పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బందోబస్తు విధుల్లో నలుగురు అదనపు ఎస్.పిలు, 25 మంది డిఎస్పీలు, 73 మంది సి.ఐ లు, 177 మంది ఎస్.ఐ లు, 1700 మంది పోలీసు సిబ్బంది ఉంటారని ఎస్పీ తెలిపారు. బుధవారం కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్పీ బందోబస్తు విధుల నిమిత్తం ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి, ఏ.ఆర్ సిబ్బందికి బందోబస్తు ప్రణాళిక పై దిశా నిర్దేశం చేశారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రానున్న నేపథ్యంలో పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. కోదండ రామాలయం, కళ్యాణ వేదిక, పార్కింగ్, టి.టి.డి గెస్ట్ హౌస్ తదితర ప్రాంతాల్లో విధుల్లో ఉన్న సిబ్బంది చేపట్టాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. గ్యాలరీ, వి.వి.ఐ.పి ప్రవేశ మార్గం, వి.ఐ.పి ప్రవేశ మార్గం వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తత తో ఉండాలన్నారు. బాంబు డిస్పోజల్ టీమ్, స్పెషల్ పార్టీ సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. వేసవి నేపథ్యంలో ఎండ వేడిమి నుండి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రత పర్యవేక్షించేలా పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి గారు దిశా నిర్దేశం చేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు అదనపు ఎస్పీ (ఏ.ఆర్) బి.రమణయ్య, ఏ.ఆర్ డిఎస్పీ కె.శ్రీనివాస రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.ఐ లు ఆనంద్, వీరేష్, శివరాముడు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని బాలిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గజ్జల వెంకటేశ్వరరెడ్డి (40) మృతి చెందిన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్,కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయులు తెలుగు యువ నాయకులు ముక్కా సాయివికాస్ రెడ్డి హుటాహుటిన మృతుని నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వరరెడ్డి ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరం అ కుటుంబానికి అండగా ఉంటాం అధైర్యపడవద్దు అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లికార్జున రెడ్డి,సీనియర్ నాయకులు గజ్జల రమణారెడ్డి, జనసేన పార్టీ నాయకులు జోగినేని మణి, స్థానిక టిడిపి నాయకులు కంబాల కుంట నాగరాజు, చంద్రమోహన్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు.

రాములోరి సన్నిధిలో రాజకీయ నాయకులు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట :రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని కడప ఎంపీ అవినాష్ రెడ్డి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి కడప మేయర్ సురేష్ బాబు బుధవారం దర్శించుకున్నారు కోదండరామునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు ఈ సందర్భంగా వారికి అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపిమండల కన్వీనర్ శివారెడ్డి వైసీపీ సీనియర్ నాయకులు ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి సుబ్బారెడ్డి వైసిపి జిల్లా రైతు సంఘం విభాగం అధ్యక్షులు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఓబుల్ రెడ్డి మేరువ శివ నారాయణ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అంజన్న దేవస్థానానికి రూ.లక్ష విరాళం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణ సమీపంలోని కసాపురంలో వెలసిన నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి లక్ష రూపాయల విరాళం అందజేశారు. కసాపురం ఆంజనేయ స్వామి వారిని బుధవారం ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి సంబంధించి కూరగాయలు సరఫరా చేసేందుకు నాలుగు చక్రాల వాహనం కొనుగోలు కోసం లక్ష రూపాయల విరాళం అందజేసినట్లు పూజారులు ఈ సందర్భంగా వెల్లడించారు.

స్టాక్ పాయింట్ పరిశీలించిన స్టేట్ అబ్జర్వర్

విశాలాంధ్ర -ఒంటిమిట్ట: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్యామిత్ర కిట్స్ పంపిణీ కోసం ఏర్పాటు చేసిన మండల స్టాక్ పాయింట్ను ఈరోజు స్టేట్ అబ్జర్వర్ పివిఎన్ ప్రసాదు పరిశీలించారు. కిట్స్ నిల్వలు, ప్యాకింగ్, పంపిణీకి సంబంధించి తీసుకుంటున్న చర్యలను ఆయన నేరుగా పరిశీలిస్తూ అధికారులకు వివిధ సూచనలు చేశారు.విద్యార్థులకు పాఠశాల ప్రారంభమైన తొలి రోజే కిట్స్ అందేలా ముందుగానే సిద్ధంగా ఉంచాలని సూచించిన ఆయన, ప్రతి ఒక్క కిట్ నాణ్యంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యామిత్ర కిట్స్లో నోట్బుక్స్, పాఠ్య పుస్తకాలు, స్కూల్ బ్యాగ్, షూస్, యూనిఫాంలు తదితర ముఖ్యమైన విద్యా అవసరాలు కలవు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఏపీసి నిత్యానందరాజు, సీఎంఓ దశరథ రామిరెడ్డి, ఎంఎవోలు, ఎంఆర్సి సిబ్బంది, ఒంటిమిట్ట జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం తదితరులు పాల్గొన్నారు. అనంతరం భవిత సెంటర్ ను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఫిజియోథెరపీ క్యాంపును పరిశీలించారు. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శాఖల వారి ప్రగతిపై రెండో దశ సమీక్ష

తొలి రోజు మూడు శాఖలను సందర్శించి అభివృద్ధి తెలుసుకున్న వీసీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవి ద్యాలయం నూతన ఉప కులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు శాఖల వారీగా సమీక్షను బుధవారం ప్రారంభించారు. జాతీయ విద్యా విధానం -2020ని ప్రకారం విద్యార్థుల సంపూర్ణ ప్రగతికి విశ్వవిద్యాలయంలోని శాఖల ఆలోచనలు, భవిష్యత్తు ప్రణాళికలు స్టడీ చేసేందుకు ఆయన పలు విభాగాల ను సందర్శించారు. ఎంబీఏ విభాగాధిపతి డా.పి.సరిత, కామర్స్ సహ ఆచార్యులు డా.విజయ భారతి, ఎంసీఏ శాఖ సహ ఆచార్యులు డా.రెడ్డయ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి వారి విభాగాల అభివృద్ధి గురించి ఉపకు లపతి ముందు వివరించారు. శాఖల భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక, లక్ష్యాలను, విజన్ డాక్యుమెంట్ రూపొందించడం గురించి వివరించారు. వైస్ ఛాన్సిలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు సూచనచేస్తూ విద్యార్థుల భవిష్యత్తు మన ప్రధాన లక్ష్యమన్నారు. ఉపకులపతి వెంట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి ఉన్నారు.